

తహసీల్దార్ల బదిలీలు

మంచిర్యాల, మే 29 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల సందర్భంగా మల్టీ జోన్-1కు బదిలీపై వెళ్లిన పలువురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ కుమార్ దీపక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా నస్పూర్ తహసీల్దార్‌గా పని చేస్తున్న పి శ్రీనివాస్‌ను కలెక్టరేట్ ఈ-సెక్షన్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అలాగే కలెక్టరేట్ సీ-సెక్షన్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్ సంతోష్‌కుమార్‌ను నస్పూర్ తహసీల్దార్‌గా, పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న డి సునీల్‌ను కలెక్టరేట్ సీ-సెక్షన్ సూపరింటెండెంట్‌గా, పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్న డి రోహిత్‌ను దండేపల్లి తహసీల్దార్‌గా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

నేడు ఇంటర్వ్యూలు

మంచిర్యాలకలెక్టరేట్, మే 29 (ఆంధ్రజ్యోతి): జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఎన్‌హెచ్‌ఎం రెండు నర్సింగ్, డీడీఎం పోస్టులను భర్తీ చేసేందుకు ఈనెల 30న శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని డీఎంహెచ్‌వో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి వచ్చి 11గంటల నుంచి సాయంత్రం 4గంటలకు ఏర్పాటు చేసిన ఇంటర్వ్యూలో పాల్గొనాలని పేర్కొన్నారు.

దరఖాస్తులు చేసుకోవాలి

మంచిర్యాలకలెక్టరేట్, మే29 (ఆంధ్రజ్యోతి): నైపుణ్య శిక్షణ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన్ మంత్రి వికాస్ యోజన కింద ఎలక్ట్రిషియన్ డెమోస్టిక్ సోల్యూషన్, ఎల్ఈడీ సోల్యూషన్, డాటా ఎంట్రీ ఆపరేటర్, ట్రైనీ బ్యూటీషియన్, వెల్డర్ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని కోర్సుల కాలపరిమితి9 నెలలు ఉంటుందని అభ్యర్థులు వివరాలకు ఐటీఐ కళాశాలలో పేర్కొన్నారు రేపటి నుంచి దరఖాస్తులు చేసుకోవాలని

భీమారం మండలంలోని గొల్లవాగు ప్రాజెక్టు



- డిజైన్ లోపంతో వృథాగా మారిన గొల్లవాగు ప్రాజెక్టు కాలువలు
- ప్రధాన కాలువకంటే ఎక్కువ ఎత్తులో నిర్మాణం
- అధికారుల తప్పిదంతో రైతులకు ఇబ్బందులు
- పునర్నిర్మాణం చేపడితేనే సాగుకు యోగ్యం

సాగునీరు అందేదెప్పుడు..?

మంచిర్యాల, మే 29 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా భీమారం మండలంలోగల గొల్లవాగు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో సాగునీరు అందివ్వని స్థితిలో ఉంది. ప్రాజెక్టు ప్రధాన కాలువకు అనుసంధానంగా నిర్మించిన పిల్ల కాలువల నిర్మాణంలో డిజైన్ లోపం కారణంగా నీరు పారకుండా వృథాగా పడిఉన్నాయి. సుమారు రెండు దశాబ్దాల క్రితం భీమారం మండలంలో రూ. 83 కోట్ల అంచనా వ్యయంతో ఐదు టీఎంసీల సామర్థ్యంతో గొల్లవాగు మధ్యతరహా ప్రాజెక్టును నిర్మించారు. భీమారం, చెన్నూరు మండలాల్లోని 9,500 ఎకరాలు ఆయకట్టుకు నీరందేలా రూపకల్పన చేశారు. ప్రధాన కాలువల పొడవు 26 కిలోమీటర్లు ఉండగా, మొత్తం 39 డిస్ట్రిబ్యూటర్లను ఏర్పాటు చేశారు.

● డిజైన్ లోపంతో..

గొల్లవాగు ప్రాజెక్టు ద్వారా చెన్నూరు మండలంలోని ఒత్కులపల్లి, ఆస్నాద్, దుగ్నెపల్లి, సుందరశాల, అంగరాజుపల్లి, చెల్లాయిపేట, కొమ్మెర, ఎర్రగుంట పల్లితోపాటు భీమారం మండలంలో సాగునీరు అందించాల్సి ఉంది. అధికారులు రూపొందించిన డిజైన్ కారణంగా ప్రధాన కాలువకు అనుసంధానంగా భీమారం మండలంలో నిర్మించిన నాలుగు పిల్ల కాలువలకు నీరు రావడంలేదు. ప్రధాన కాలువ కంటే పిల్ల కాలువలను ఎక్కువ ఎత్తులో నిర్మించడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో దాదాపు 500 ఎకరాల్లో ఆయకట్టు రైతులు ప్రతి వానాకాలం సీజన్‌లో సాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన కాలువకు అడ్డంగా ఇసుక బస్తాలు వేయడం ద్వారా పిల్ల కాలువలకు నీళ్లు మళ్లిస్తున్నారు. ఈ కారణంగా మిగతా గ్రామాలకు నీరందక అక్కడి రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీంతో భీమారం మండల కేంద్రంలో కాలువకు అడ్డంగా వేసిన ఇసుక బస్తాలను రైతులు తొలగిస్తున్నారు. పదిహేను సంవత్సరాలుగా ఇదే తంతు జరుగుతున్నా భీమారం రైతుల మొర ఆలకించే నాథుడే కరువయ్యారు. వానాకాలం సీజన్‌లో నీరందక భూములను రైతులు ఖాళీగా వదిలివేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తమ భూములను త్యాగం చేసినప్పటికీ మిగిలిన పొలాలకు కూడా నీరందడంలేదని భీమారం రైతులు వాపోతున్నారు. అధికారుల తప్పిదంవల్ల తమ భూములు బీడు ఉంచాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన చెందుతున్నారు.

● హైలెవల్ కాలువ నిర్మిస్తేనే..

భీమారం ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలంటే ఆ ప్రాంతంలో హైలెవల్ కెనాల్ నిర్మించాలనే అభిప్రాయాలను ఇరిగేషన్ అధికారులు వ్యక్తం చేస్తున్నారు. కోటి రూపాయలు ఖర్చుచేసి సుమారు రెండు కిలోమీటర్ల పొడవు..

మిగితా 7లో

కరీంనగర్ టు తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలుకు పెద్దపల్లిలో హాల్టింగ్ ఇవ్వాలి



దక్షిణ మధ్య రైల్వే జీఎంకు వినతి పత్రం ఇస్తున్న ఎంపీ వంశీకృష్ణ, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

మందమర్రిటౌన్, మే 29 (ఆంధ్రజ్యోతి) : పెద్దపల్లి రైల్వేస్టేషన్‌లో కరీంనగర్-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైలుకు హాల్టింగ్ ఇవ్వాలని కోరుతూ దక్షిణ మధ్య రైల్వే అధికారులకు గురువారం హైద్రాబాద్‌లోని రైల్వే భవన్‌లో ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఆయన తండ్రి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి వినతి పత్రం అందించారు. గతంలో తిరుపతికి వెళ్లే రైలుకు పెద్దపల్లిలో హాల్టింగ్ ఉందని, ఇప్పుడు పెద్దపల్లి బైపాస్ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో హాల్టింగ్ నిలిపివేశారని తెలియజేశారు. తిరుపతికి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విన్నవించారు. రైల్వే జీఎం స్పందించి పెద్దపల్లి రైల్వే స్టాప్ పునరుద్ధరిస్తామని, రైలుకు హాల్టింగ్ ఇస్తామని తెలిపారు. నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం ముందుకు వెళ్తున్నామన్నారు.

నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ కుమార్ దీపక్



ఆస్నాదలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

చెన్నూరు, మే 29 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు నిరంతర తాగునీటిని అందించేందుకు అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం చెన్నూరు పట్టణంలో నిర్మిస్తున్న అమృత్ 2.0 నీటి ట్యాంకు నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం, అమృత్ 2.0 పథకాల ద్వారా ప్రతి ఇంటికి నిరంతరం తాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ట్యాంకు నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మండలంలోని ఆస్నాద, గంగారం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ మల్లికార్జున్‌తో కలిసి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. జిల్లాలో ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారం రైసుమిల్లులకు తరలించాలన్నారు. సన్నరకం వడ్లను విక్రయించిన రైతులకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ అందిస్తున్నామన్నారు. జిల్లాలో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేసిన కొనుగోలు కేంద్రాలను మూసివేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఈపాస్ మిషన్‌ద్వారానే విత్తనాలు ఎరువులు అమ్మాలి

కాసిపేట, మే29(ఆంధ్రజ్యోతి) : ఎరువులు, విత్తన డీలరుల ఈ పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు నిర్వహించాలని జిల్లా వ్యవసాయాధికారి కల్పన డీలర్లకు సూచించారు. గురువారం మండలంలోని కొండాపూర్, దేవాపూర్, ముత్యంపల్లిలోని ఎరువుల విత్తనాల డీలర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు డీలర్లు ఈ పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు నిర్వహించాలన్నారు. అలాగే రైతులకు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసినప్పుడు రశీదులను ఇవ్వాలన్నారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాధికారి చల్ల ప్రభాకర్, పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసానికి రూ.5 వేల కోట్లు

- ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్

మందమర్రిటౌన్, మే 29 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి ప్రభుత్వం రూ. 5 వేల కోట్లు కేటాయించిందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. గురువారం మందమర్రిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పథకానికి అర్హులైన వారి ఖాతాల్లో డబ్బులు జమవుతాయన్నారు. బ్యాంకుల్లో సిబిల్ స్కోరు బాగుంటేనే స్కీం వర్తిస్తుందన్నారు. అర్హులైన వారందరికీ రాజీవ్ యువ వికాసం అందుతుందన్నారు. అర్హులై ఉండి పథకం రాని వారు తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు నోముల ఉపేందర్‌గౌడ్, సుదర్శన్, నరేష్ నేత, రమేష్, తిరుమల్, నర్సింగ్, శ్రీనివాస్, జావేద్‌ఖాన్ పాల్గొన్నారు.

నస్పూర్ తహసీల్దార్‌గా సంతోష్ కుమార్

శ్రీరాంపూర్, మే 29 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ నూతన తహసీల్దార్‌గా ఎస్. సంతోష్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన మంచిర్యాల కలెక్టరేట్‌లోని సీ-సెక్షన్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ నస్పూర్‌కు బదిలీ అయ్యారు. గతంలో కలెక్టరేట్, వాంకిడి, దండేపల్లిలో పనిచేశారు. ఇప్పటి వరకు నస్పూర్ తహసీల్దార్‌గా పనిచేసిన శ్రీనివాస్ కలెక్టరేట్‌లోని ఈ-సెక్షన్ సూపరిం టెండెంట్‌గా బదిలీ అయ్యారు.

నూతన తహసీల్దార్‌కు శుభాకాంక్షలు

నస్పూర్ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సంతోష్ కుమార్‌కు తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం(టీఎన్‌జీఓస్) జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి రామ్మోహన్, రాష్ట్ర కార్యదర్శి మల్లయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీఎన్‌జీఓస్ హౌసింగ్ సొసైటీ సమస్యలపై చర్చించారు. సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

పదోన్నతుల్లో అవకాశం కల్పించాలి

శ్రీరాంపూర్, మే 29 (ఆంధ్రజ్యోతి) : పదోన్నతుల్లో అవకాశం కల్పించాలని మాదిగ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చొప్పదండి దుర్గాప్రసాద్ కోరారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి మాదిగ ఉద్యోగులు జీఎం శ్రీనివాస్‌ను కలిసి విన్నవించారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా తమకు రావాల్సిన పదోన్నతులను ఇవ్వాలని కోరారు. కేంద్ర నాయకుడు సదిరం రాజేంద్రప్రసాద్, ఏరియా ఇన్‌చార్జి నెలబోయిన కుమార్, నాయకులు మహేందర్, శ్రీనివాస్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాలక్రైం,మే29 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ గౌరవ అధ్యక్షులు హరికృష్ణ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5వ తేదీలోపు వేతనాలు అందించాలని వినతి పత్రం ఇచ్చామన్నారు. దానికి ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు సానుకూలంగా స్పందించి వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు వారసత్వ ఉద్యోగాల విషయంలో తప్పనిసరిగా తమకు న్యాయం చేస్తామన్నారు.

ఘనంగా యోగా దశాబ్ది వేడుకలు

శ్రీరాంపూర్, మే 29 (ఆంధ్రజ్యోతి): నస్పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో గురువారం దశాబ్ది ఉత్సవ యోగా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయుష్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ పద్మజ హాజరై మాట్లాడారు. 11వ ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దశాబ్ది ఉత్సవాల పేరిట నిర్వహించే వేడుకలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది కిషన్, యోగా బోధకులు సుధాకర్, మేఘన, తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో

అప్రమత్తంగా ఉండాలి

- రామగుండం సీపీ అంబర్ కిషోర్‌ఝా



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రామగుండం సీపీ అంబర్ కిషోర్‌ఝా

మంచిర్యాలక్రైం,మే29 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల విషయంలో పోలీసు అధికారులు నిర్లక్ష్యం వహించకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీసుకమిషనర్ అంబర్‌కిషో ర్‌ఝా అన్నారు. గురువారం కమిషనరేట్ కార్యాల యంలో నెలవారి సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుస్టేషన్ డివిజన్, జోన్ల వారిగా పెండింగ్ కేసులకు సంబంధించిన నేరస్థుల అరెస్టు, దర్యాప్తు సాక్ష్యాధారాల సేకరణ చార్జీషీటుకు సంబంధించిన ప్రస్తుత కేసుల స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నమోదైన గ్రేవ్‌కేసులు, మహిళలపై నేరాలు, పోక్సో కేసులు, గంజాయి, రోడ్డుప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు కేసుల పరిష్కారానికి ఏవిధంగా చర్యలు తీసుకోవాలో సూచించారు. చట్ట వ్యతిరేక కార్యా కలాపాలకు పాల్పడేవారిపట్ల కఠినంగా వ్య వహరించాలని దొంగతనాలు నివారించేందుకు అధికారులు నిరంతరంగా అప్రమత్తంగా ఉండాలని, అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టిన చర్యలు బక్రీద్ సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా పీస్ కమిటీ నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి, మంచిర్యాలజోన్ పోలీసు అధికారులు డీసీ పీ కరుణాకర్, అడి షనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచీ ఏసీపీ మల్లా రెడ్డి, గోదావరిఖని ఏసీపీరమేశ్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాశ్ ఉన్నారు.

నిబంధనలకు లోబడి అనుమతులు ఇవ్వాలి

శ్రీరాంపూర్, మే 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా లోని భూయజమానులు లే-అవుట్ల కోసం దరఖాస్తు చేసుకున్న భూములకు సంబంధించి నిబంధనలకు లోబడి అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. నస్పూర్ మండల కేంద్రంలో లే-అవుట్ కోసం దరఖాస్తు అందిన భూములను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, భూముల అభివృద్ధి, ఇండ్ల నిర్మాణం, వెంచర్ల ఏర్పాట్లులో భాగంగా తమ వద్దకు పలు దరఖాస్తులు వచ్చాయన్నారు. వాటన్నింటిని క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి, నియమ. నిబంధనలకు అనుగుణంగా అనుమతులు మంజూరు చేయాల న్నారు. సంబంధిత భూమి నిషేధిత జాబితా, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉందా, లేదా అని నిర్ధారించుకోవాలన్నారు. సమీపంలో చెరువులు, వాగులు, తదితరాలు ఉన్నాయా, లేవా అని తనిఖీ చేసుకోవాలన్నారు. ప్రభుత్వ భూము లను రక్షిస్తూ, ఆక్రమిత భూములను చట్ట ప్రకారం స్వాధీనం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట సంబంధిత అధికారులున్నారు.

పశువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట ఏదీ?
- యథేచ్ఛగా కబేళాలకు తరలింపు
- కేసులు నమోదు చేస్తున్నా ఆగని దందా

6

ఎస్సీ గురుకులాల కార్యదర్శిని విధులనుంచి తొలగించాలి

7

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

- మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

లక్షెట్టిపేట, మే 29(ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట మున్సిపాలిటీతో పాటు చు ట్టు పక్కల గ్రామాల అభివృద్ధి జరిగింది బీఆర్ఎస్ ప్రభుత్వ మయాంలోనే అని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు. పట్టణంలోని విశ్రాం తి భవనంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ నేతలతో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా 30పడకల ఆసుపత్రి భవనం నిర్మాణం బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మంజూరు చేసినట్లు అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన విషయం గుర్తుచేసారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌నిర్మాణం కూడా చేపట్టామని అప్పటి ప్రభుత్వ హయాంలో చేసే ఏపని కూడా ఇప్పటి ఎమ్మెల్యేకు నచ్చక వాటిని వేరే వాటికి మంజూరు చేస్తున్నారన్నారు. పట్టణ ప్రగతిలో అప్పుడు అభివృద్ధికోసం సుమారు 26కోట్ల రూపాయలను అప్పటి సీఎం కేసీఆర్ ఇచ్చారని వాటితో చాలా పనులు చేపట్టామన్నారు. ప్రతీనెల మున్సిపల్ సమా వేశాలు ఏర్పాటు చేసి తానే స్వయంగా అభివృద్ధి గురించి మాట్లాడేవాడినని 18నెలల్లో ఎన్నిసార్లు మున్సిపల్ సమావేశం పెట్టారు మనఎమ్మెల్యే ఎన్నిసార్లు హాజరయ్యారని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగన్న, రాష్ట్ర నాయకులు నడిపల్లి విజిత్‌రావు, పార్టీ మండల అధ్య క్షుడు చుంచు చిన్నయ్య, పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ నలుమాసు కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, డీసీఎమ్మెస్ మాజీచైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ పూజలు

భీమిని, మే 29 (ఆంధ్రజ్యోతి): జగ్గయ్యపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శివకేశవ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్ర మాలు గురువారం కన్నుల పండుగగా ప్రారంభించారు. శుక్రవారం ధాన్యా ధివాసం, ఫల, పుష్పాధి వాస కార్యక్రమాలు, శనివారం యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

కార్యదర్శి మృతికి సంతాపం

కాసిపేట, మే29 (ఆంధ్రజ్యోతి): జన్నా రం మండలంలోని ఇందన్‌పల్లి కార్యదర్శి చంద్రమౌళి మృతిపట్ల ఎంపీడీవో సత్య నారాయణసింగ్, పంచాయతీరాజ్ సి బ్బంది, కార్యదర్శులు ఘనంగా నివాళులు అర్పించారు. ఎంపీడీవో సత్యనారాయణ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

నెన్నెల: మండల పరిషత్తు కార్యాల యంలో గురువారం ఏర్పాటు చేసిన సం తాప సభలో మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఎంపీడీవో దేవేందర్‌రె డ్డి, ఎంపీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాండూర్/వేమనపల్లి, తాండూర్, వేమనపల్లి మండల పరిషత్ కార్యాల యాల్లో ఎంపీడీవో, ఎంపీవో, కార్యదర్శులు సంతాపం తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

భీమారం, మే 29 (ఆంధ్రజ్యోతి): గొల్లకురుమల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని గురువారం హైద్రాబాద్‌లోని బీసీ భవన్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్యకు రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌యాదవ్ వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో కుమార్ యాదవ్, అన్విష్ యాదవ్, సాయికుమార్ పాల్గొన్నారు.

ఉరివేసుకొని యువకుడి ఆత్మహత్య

మంచిర్యాలక్రైం, మే 29 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం రాజీవ్ నగర్‌కు చెందిన కొండేటి సతీష్(38) ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఏఎస్ఐ సత్తయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాలప్రకారం సతీష్‌కు 18 ఏళ్ల క్రితం జగిత్యాల సిరికొండకు చెందిన రజితను ప్రేమ వివాహం చేసుకున్నాడు. మేస్త్రీ పని చేసు కుంటూ జీవనం సాగిస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం అప్పు చేసి ఒక ప్లాట్ కొనుగోలు చేశాడు. అప్పు తీర్చక పోవడంతో తరుచూ మనోవేదనకు గురవుతుండేవాడు. ఇంటి వద్ద బుధవారం దంపతులకు గొడవ జరిగింది. గురువారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సతీష్ తండ్రి మల్లయ్య తన కోడలపై అనుమానం ఉందని చేసిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రెబ్బెనలో పోలీసులు స్వాధీనం చేసుకున్న పశువులు(ఫైల్)

పశువుల అక్రమ రవాణాకు అడ్డుకట్ట ఏదీ..?



- యథేచ్ఛగా కబేళాలకు తరలింపు
- కేసులు నమోదు చేస్తున్నా ఆగని దందా

కాగజ్‌నగర్, మే 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పశువుల అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతోంది. మహారాష్ట్ర కేంద్రంగా పశువుల అక్రమ రవాణాను కొనసాగిస్తున్నారు. అధికారులు దాడులు చేస్తున్నా అక్ర మార్కులు వెరవడంలేదు. వివిధ సంతల్లో కొనుగోలు చేసిన పశువులను రాత్రి వేళల్లో మహారాష్ట్ర నుంచి నేరుగా సిర్పూరు(టి), కాగజ్‌నగర్ మీదుగా పశువులను హైదరాబాద్‌కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

● ముందు పరిశీలించి..

మహారాష్ట్ర నుంచి పశువులను తరలిస్తున్న వాహనం బయలు దేరితే ముందస్తుగా టీం సభ్యులు కాగజ్ నగర్, ఆసిఫాబాద్ క్రాస్ రోడ్డ వరకు వెళ్లి పరిశీలిస్తారు. పోలీసులు ఎలాంటి తనిఖీలు చేయడం లేదని చెప్పిన తర్వాతనే పశువులను తరలిస్తున్న వాహనం బయలు దేరుతుంది. కౌటాల, సిర్పూరు(టి) మీదుగా కాగజ్‌నగర్ నుంచి హైదరాబాద్‌కు ఈ తరహాలోనే తరలిస్తున్నారు. పోలీసులకు చిక్కకుండా చేస్తున్నారు. వాహనంలో పశువులను సామర్థం కంటే అధికంగా తీసుకెళ్లుతుండడంతో మార్గమధ్యలో మృత్యువాత పడుతున్నాయి. దీంతో రోడ్డుపక్కనే పడేసి పోతున్నారు. మహారాష్ట్ర, కౌటాల నుంచి వాహనాల్లో తరలించే సమయాల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన నిబంధనలు కూడా పాటించకుండా ఇష్టారాజ్యంగా తరలిస్తున్నారు. అందరికి మామూళ్లు ఇస్తుండడంతో వీరి వ్యాపారం అడ్డు అదుపు లేకుండా కొనసాగుతుందన్న ఆరోపణలున్నాయి.

● జంతు పరిరక్షణ చట్టం ప్రకారం..

జంతు పరిరక్షణ చట్టం 1960 ప్రకారం పశువులను వధించడం నేరం. వీటిని పట్టించుకోని అక్రమార్కులు తమ వ్యాపారం యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. వట్టిపో యిన పశువులను సైతం తక్కువ ధరకు కొనుగోలు చేసి దళారులు రెట్టింపు ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పశువుల మాంసమే కాదు చర్మం, కొమ్ములు, ఎముకలు ఇలా అన్ని ఉపయోగపడు తాయి. చెప్పులు, వాయిద్యా పరికరాలు, ఎరువుల తయారీలో వినియోగిస్తారు. దీంతో భారీ డిమాండ్ ఉంది. ఇలా అక్రమార్కులు యథేచ్ఛగా పశువుల వ్యా పారం కొనసాగిస్తున్నా మార్కెటింగ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. కనీసం పశువులను ఆరు గంటల ప్రయాణం చేసే గమ్యస్థానానికి చేర్చేవాటికి వెటర్నరి వైద్యుడి ధ్రువీకరణ పత్రం పొందాల్సి ఉంటుంది. రహదారి పత్రం, పశు గ్రాసం, తాగునీరు ఉండాలి. అనువైనా వాహనం ఉంటేనే తరలించాల్సి ఉంటుంది. కానీ ఇవేమి పాటించకుండా అక్రమార్కులు పశువులను తరలిస్తున్నారు.

● అధికారుల తనిఖీల్లో..

రెబ్బెన సమీపంలో జూన్ 12 2024న పోలీసులు ఓ వాహనాన్ని తనిఖీ చేసి 13 ఎద్దులను పట్టుకున్నారు. ఇందులో రెండు ఎద్దు లు మృతి చెందాయి. ఈ విషయం లో ఇద్దరిపై కేసు కూడా నమోదు చేశారు. నాలుగు నెలల క్రితం మిని వ్యాన్‌లో తరలిస్తున్న ఎద్దులను పట్టుకుని కాగజ్‌నగర్ గోశాలకు తరలించారు. గత నెలలో రెబ్బెనలో నాలుగు పశువులను వ్యాన్‌లో తరలిస్తుం డగా ఎస్సై చంద్రశేఖర్ పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేశారు. గత నెలలోనే కాగజ్‌నగర్ డాడానగర్ చౌరస్తాలో కౌటాల నుంచి హైదరాబాద్‌కు 13 వాహనాల్లో తరలిస్తున్న 26 పశువులను స్వాధీనం చేసుకొని 13 మందిపై కేసు నమోదు చేశారు. మహారాష్ట్ర నుంచి ఆసిఫాబాద్ మీదుగా కూడా ఇదే తరహాలో పశువుల అక్రమ రవాణా చేస్తున్నారు. రాత్రి వేళల్లోనే ఈ దందాను కొనసాగించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం ఈ దందాపై నిఘా పెట్టి పూర్తి స్థాయిలో అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

రెబ్బెన, మే 29 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం అకాల వర్షాల నేపథ్యంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. రెబ్బెన మండలం ఎడవెల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. గత వారం రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నం దున ధాన్యం తడకుండా రైతులకు టార్పాలిన్ కవర్లు అవసరమైన మేరకు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. తేమ శాతం తక్కువగా ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు ప్రక్రియ జాప్యం చేయకూడదని రైతులకు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తీసుకు వచ్చిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, అదనపు గ్రామీణా భివృద్ధి అధికారి రామకృష్ణ, తహసీల్దార్ సూర్యప్రకాష్‌రావు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ఎడవెల్లిలో ధాన్యం కొనుగోళ్ల వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, పాల్గొన్న అధికారులు

విద్యార్థుల్లో గుణాత్మక మార్పులు తీసుకురావాలి

ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో విద్యార్థులలో గుణాత్మక మార్పులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌భవన సమావేశ మందిరంలో ధర్మ సేవా సంస్థ వ్యవస్థాపకులు విశాంత్‌రెడ్డితో కలిసి అధికారులు, కేజీబీవీ ఎస్‌వోలతో ఆన్‌లైన్ ద్వారా యోగా, ధాన్యం తరగతుల నిర్వాహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని యజమాన్యాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాఠశాలలోని విద్యార్థులకు ధర్మసేన స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆన్‌లైన్ యోగా, ధాన్యం తరగతులు నిర్వహించి విద్యార్థులలో గుణాత్మక, నిర్మాణాత్మక మార్పులు తీసుకురావాలని తెలి పారు. గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు ప్రతి రోజు ఉదయం యోగా, సాయంత్రం ధాన్యం చేయడం ద్వారా వారిలో మార్పు తీసుకు వచ్చి భవిష్యత్‌లో మంచి పౌరులుగా ఎదిగి సమాజానికి సేవ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. యోగా, ధ్యానంతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని విలువలు, సాంప్రదాయాలు, సమాజం పట్ల గౌరవభావం పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, డీఎంఅండ్‌హెచ్ సీతారాం, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్‌కులాల అభివృద్ధి అధికారి సజీవన్, ఇన్‌చార్జి జిల్లా విద్యార్థి నదీం తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు

ఆసిఫాబాద్ రూరల్, మే 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బూర్గుడ గ్రామంలో ఎస్సీ కాలనీలో వీధి కుక్కల దాడిలో ముగ్గురికి తీవ్రగాయాలు అయ్యాయి. గ్రామానికి చెందిన కళావతి, లక్ష్మి, లసుంబాయి ఇంటి ముందు కూర్చుని ఉండగా కుక్కలు ఒకే సారి దాడి చేశాయి. దాడిఓ కళావతి చేతికి, లసుంబాయికి కాలుపై, లక్ష్మికి చేతిపై గాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. కుక్కలు దాడి చేస్తున్నాయని పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు తెలిపారు. వీధి కుక్కల బెడదను నివారించాలని కోరారు.

నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పనే ధ్యేయం

ఆసిఫాబాద్‌రూరల్, మే 29 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. స్థానికంగా గురువారం ఆయన మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు యూనిట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఎంపిక చేసి జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో మంజూరు పత్రాల పంపిణీకి చర్యలు తీసుకుం టున్నామన్నారు. అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారద ర్శకంగా నిర్వహించనున్నామని చెప్పారు. జిల్లాలో అర్హులైన నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.

న్యాయం కోరుతూ ట్యాంక్ ఎక్కిన బాధితుడు



వాటర్ ట్యాంక్‌పై జాబ్రీ జమీల్

శ్రీరాంపూర్, మే 29 (ఆంధ్రజ్యోతి): కుటుంబం విక్రయించిన భూమిలో పది శాతం వాటా తనకు ఇవ్వకపోగా, తొమ్మిదేళ్లుగా ఇబ్బం దులకు గురిచేస్తు న్నారని, వెంటనే న్యాయం చేయాలని కోరుతూ ఓ యువ కుడు నస్పూర్‌లో వాటర్ ట్యాంక్ ఎక్కాడు. సమస్య పరిష్కరిస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో కిందకి దిగివచ్చాడు. బాధితుడు జాబ్రీ జమీల్ తెలిపిన ప్రకారం... జమీల్ కుటుంబం నస్పూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 22లో గల ఆరు ఎకరాల భూమిని ఫిరోజ్‌ఖాన్ అనే వ్యక్తికి విక్రయించారు. అందులో జమీల్‌కు పది శాతం వాటా ఇస్తామని ఒప్పందం రాసుకున్నారు. కానీ వాటా ఇవ్వలేదు. అందుకు బదులుగా 60 లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ కొన్నేళ్లు గడిచినా ఆ మేరకు హామీ అమలు చేయకపోవ డంతో ఎన్నిసార్లు అధికారులను కలుస్తూ తన సమస్యను వివరి స్తూ వచ్చాడు. 2023లో జమీల్ భూమి వద్ద టెంట్ వేసుకొని నిరసన తెలిపాడు. దిగివచ్చిన ఫిరోజ్ అతని భాగస్వాములు 30 లక్షల రూపాయలు ఇచ్చేందుకు కాగితం రాసుకొని ముందుగా 2 లక్షల 50 వేల రూపాయలు ఇచ్చారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి నగదు ఇవ్వలేదు. ఎప్పుడు అడిగినా దాట వేస్తుండడంతో విసిగి పోయిన జమీల్ గురువారం నస్పూర్ టవర్స్ వద్ద గల వాటర్ ట్యాంక్ ఎక్కాడు. సీసీసీ ఎస్ఐ ఉపేందర్ అతనితో మాట్లాడి సముదాయించగా, కిందకి దిగి వచ్చాడు. తన వద్ద ఉన్న పత్రాలను చూపిస్తూ తన పది శాతం వాటా భూమి కానీ, అందుకు ప్రతిగా డబ్బుకానీ ఇప్పించాలని విజ్ఞప్తి చేశాడు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

దండేపల్లి, మే 29 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం కన్నెపల్లి జాతీయ రహదారిపై గురువారం రాత్రి గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ప్రమాదంలో కన్నెపల్లి గ్రామానికి చెందిన బొరె మహేష్(36) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు దండేపల్లి ఎస్సై తహసీనోద్దీన్ తెలిపారు. ఎస్సై స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహేష్ గురువారం రాత్రి తన వాహనంపై ఇంటి నుంచి లక్షెట్టిపేటలోని కరీంనగర్ చౌరస్తాకు బయలు దేరాడు. కన్నెపల్లి జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహ నాన్ని ఢీకొట్టడంతో మహేష్ కింద పడిపడ్డాడు. తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మహేష్‌కు భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడి సీసీ టీవీ పుటేజీలను పరిశీలిస్తున్నారు.

రైలు కింద పడి ఒకరు..

బెల్లంపల్లి, మే 29 (ఆంధ్రజ్యోతి): నాగ్‌పూర్‌కు చెందిన నిశాంత్(42) రైలు కింద పడి బుధవారం రాత్రి మృతి చెందినట్లు రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సురేశ్‌గౌడ్ తెలిపారు. నాగ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో మృతుడు నిశాంత్ తన భార్యతో కలిసి హుబ్లీ ఎక్స్‌ప్రెస్‌లో కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీకి తన బంధువుల ఇంటికి వెళ్తున్న క్రమంలో బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో రైలు నుంచి ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. తీవ్రగాయాలవడంతో బెల్లంపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలిపినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. మృతుడి భార్య పూర్వి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

చింతలమానేపల్లి, మే 29 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి గురువారం బీజేపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో రామన్న, రంగన్న, మల్లయ్య, నవీన్, మురళీ, నానాజీ, పురుషోత్తం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికల్లో రక్తహీనత నివారణ

ఆసిఫాబాద్‌రూరల్, మే 29(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కిశోర బాలికలలో రక్తహీనతను నివారించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా చర్యలు తీసుకుంటుందని జిల్లా సంక్షేమ శాఖాధికారి ఆడెపు భాస్కర్ అన్నారు. స్థానికంగా గురువారం ఆయన మాట్లాడారు. జిల్లాలో 973 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 14-18 సంవత్సరాల వయసు గల 18230 మంది కిశోర బాలికలకు ఇందిరమ్మ అమృత పథకం ద్వారా పోషకాహారం కింద పల్లీలు, చిరుధాన్యాలతో తయారు చేసిన చిక్కీలను ఉఇతంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి రోజు ఒకటి చొప్పున నెలకు 30 చిక్కీలను ఇస్తారని, ప్రతి 15 రోజులకు ఒకేసారి రెండు సార్లు వీటిని పంపిణీ చేస్తారని తెలిపారు. ఒక్కొక్క చిక్కీలో సుమారు 600 క్యాలరీలు, 18-20 గ్రాముల ప్రోటీన్లతో పాటు అవసరమైన సూక్ష్మ పోషకాలు ఉంటాయని తెలిపారు.

అన్ని కేసులను రిఫర్ చేయొద్దు



మాట్లాడుతున్న సీఎండీ బలరామ్

శ్రీరాంపూర్, మే 29 (ఆంధ్రజ్యోతి): తమ వద్దకు వచ్చిన ప్రతీ కేసును కార్పొరేట్ ఆస్పత్రులకు రిఫర్ చేసి చేతులు దులుపుకోవద్దని, సాధ్యమైనంత వరకు స్థానికంగా వైద్యం చేసేందుకు ప్రయత్నించాలని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం సూచించారు. గురువారం ఆయన అన్ని ఏరియాల వైద్యాధికారులతో హైదరాబాద్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఔషధాలు, యంత్రాలు సమకూర్చేందుకు సంస్థ సిద్ధంగా ఉందన్నారు. ప్రతిపాదనలు పంపేందుకు కొందరు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్షిక ప్రణాళికతో సంబంధం లేకుండా అవసరమైన సామగ్రి కోసం ఇండెంట్ పంపాలన్నారు. వైద్యులు, నిపుణులను నియమించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. సింగరేణి ఉద్యోగుల వైద్యం కోసం యాజమాన్యం యేటా 400 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని తెలిపారు. త్వరలో సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కార్పొరేట్ ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కోవిడ్ వ్యాప్తి జరిగితే కావాల్సిన వసతులను సమకూర్చుకోవాలని ఆయన కోరారు. అంతకుముందు కేంద్ర బొగ్గు గనల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్‌దేవ్‌దత్ ఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు ఉత్పత్తి, వ్యయం తగ్గింపు, నాణ్యత, సరఫరా, తదితర విషయాల్లో ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షలో సింగరేణి సీఎండీ ఎన్ బలరాం పాల్గొన్నారు. సంస్థ ప్రగతిని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ఆ యా సమావేశాలలో సంస్థ డైరెక్టర్లు సత్యనారాయణరావు, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఈడీ(కోల్ మూమెంట్) సుభానీ, జీఎం (మార్కెటింగ్) రాజశేఖర రావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్, అన్ని ఏరియాల ముఖ్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి మనుగడకు ఏఐటీయూసీ పోరాటం

శ్రీరాంపూర్, మే 29 (ఆంధ్రజ్యోతి): సింగరేణి మనుగడ, కార్మిక వర్గ శ్రేయస్సు కోసం తమ యూనియన్ నిరంతరం పోరాడుతుందని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీసైదా అన్నారు. ఎస్ఆర్‌పీ 1 గనిపై గురువారం నిర్వహించిన గేట్‌మీటింగ్‌కు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఏడో సారి జరిగిన ఎన్నికల్లో తమ యూనియన్ గెలిచిన వెంటనే కార్మికులకు చెందిన అనేక సమస్యలు పరిష్కరించామన్నారు. శ్రీరాంపూర్ డివిజన్‌లో అండర్ గ్రౌండ్ గనుల జీవితం కాలం పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం పలువురు కార్మికులు యూనియన్‌లో చేరగా, వారికి కండువాలు కప్పారు. సమావేశంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జీఎం కమిటీ చర్చల ప్రతినిధులు ప్రసాద్‌రెడ్డి, బద్రి బుచ్చయ్య, గొల్లపల్లి రాంచందర్, నాయకులు అఫ్రోజ్ ఖాన్, పిట్ కార్యదర్శి దాడి రాజయ్య, సహాయ కార్యదర్శి పర్శరాములు పాల్గొన్నారు.



యూనియన్‌లో చేరుతున్న కార్మికులకు కండువా వేస్తున్న నాయకులు

సింగరేణి సమాచారం

బీటెక్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

శ్రీరాంపూర్, మే 29 (ఆంధ్రజ్యోతి): మంథనిలోని యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (జేఎన్‌టీయూ-హెచ్)లో ప్రవేశానికి సింగరేణి ఉద్యోగుల పిల్లలు దరఖాస్తు చేసుకోవాలని శ్రీరాంపూర్ డీజీఎం(పర్సనల్) అరవిందరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనింగ్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(ఏఐ అండ్ మెషిన్ లెర్నింగ్), ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ బ్రాంచ్‌లలో మూడు చొప్పున మొత్తం 36 సూపర్ న్యూమరీ సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇందులో ఎగ్జిక్యూటివ్స్ పిల్లలకు 18 సీట్లు, కార్మికుల పిల్లలకు 18 సీట్లు కేటాయిస్తారని తెలిపారు. విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరంలో తెలంగాణ ఏఈపీసెట్‌లో అర్హత సాధించి ఉండాలని, నిర్ణీత నమూనాలో దరఖాస్తును అన్ని సర్టిఫికెట్లతో జత చేసి వచ్చే నెల 14వ తేదీలోగా జీఎం(హెచ్ఆర్‌డీ)లో సమర్పించాలని సూచించారు. కౌన్సెలింగ్‌లో ఎంపికైన విద్యార్థులు నిర్ణీత ఫీజును జేఎన్‌టీయూ హెచ్, యూనివర్శిటీ ఆఫ్ కాలేజ్ ఇంజనీరింగ్, మంథని పేరిట బ్యాంకులో చెల్లించాల్సి ఉంటుందని, సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు.

ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

రెబ్బెన, మే 29 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియా ఉద్యోగులు ఈ వార్షిక సంవత్సరంలో సమిష్టిగా పని చేసి ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.విజయ భాస్కర్ రెడ్డి తెలిపారు. గురువారం ఖైరిగూడ ఉపరితల గని నూతన షావేల్‌ను ఆయన ప్రారంభించారు. ఇటీవలే పుల్వామా దాడికి ప్రతీకగా ఇండియన్ ఆర్మి చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పేరున షావెల్‌కు పేరు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యంత్రాల పని తీరును అధికారులు, ఉద్యోగులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. రక్షణసూత్రాలను పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి, ప్రాజెక్టు అధికారి ఎం నరేందర్, ఎస్ఓటు జీఎం రాజమల్లు, ఏరియా ఇంజనీర్ రామనాథం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి రానున్న నలుగురు కొత్త ఐఏఎస్‌లు

హైదరాబాద్, మే 29 (ఆంధ్రజ్యోతి): 'సివిల్ సర్వీసెస్ పరీక్ష-2024' ద్వారా ఎంపికైన నలుగురు కొత్త ఐఏఎస్ అధికారులు రాష్ట్రానికి రానున్నారు. తెలంగాణతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఖాళీలను భర్తీ చేయడానికి మొత్తం 180 మంది ఐఏఎస్‌లను ఆయా రాష్ట్రాలకు కేటాయిస్తున్నట్లు కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ(డీవోపీటీ) వెల్లడించింది. రాష్ట్రానికి రానున్న నలుగురిలో ఇద్దరు సొంత రాష్ట్రం తెలంగాణకు చెందిన వారు కాగా... మిగతా ఇద్దరు ఇతర రాష్ట్రాలకు చెందినవారని తెలిపింది. అలాగే ఇద్దరు ఐఏఎస్‌లు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూఎస్)కు చెందినవారు కాగా, మరో ఇద్దరు ఇతర వెనుకబడిన వర్గాల(ఓబీసీ)కు చెందినవారు ఉంటారని డీవోపీటీ పేర్కొంది.

విస్తరణలో మాదిగలకు స్థానం కల్పించాలి

» అధిష్ఠానానికి విజ్ఞప్తి చేయనున్న ఎమ్మెల్యేలు

న్యూఢిల్లీ, మే 29 (ఆంధ్రజ్యోతి): మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం కల్పించాలని ఆ వర్గానికి చెందిన నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఢిల్లీ చేరుకున్నారు. గురువారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు మందుల సామ్యూల్, కవ్వంపల్లి సత్యానారాయణ, అడ్లూరి లక్ష్మణ్, తోట లక్ష్మీకాంతరావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే ఈ విషయంపై ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్, మీనాక్షి నటరాజన్‌కు విజ్ఞప్తి చేశామన్నారు. ఇప్పుడు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌కు చెప్పాలని ఢిల్లీకి వచ్చామని తెలిపారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 60 లక్షలు వరకు ఉన్న తమకు క్యాబినేట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరమని చెప్పారు.

మంత్రిపై అసభ్య పోస్టు .. బీఆర్ఎస్ నేత అరెస్ట్

కాటారం, మే 29(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబుపై సోషల్‌మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టిన కాటారం బీఆర్ఎస్ నాయకుడు జక్కు శ్రావణ్‌ను హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఖానాపూర్‌లో బంధువుల ఇంట్లో ఉన్న శ్రావణ్‌ను గురువారం తెల్లవారుజామున పోలీసులు హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ఈ విషయంపై ఎలాంటి సమాచారం లేదని స్థానిక పోలీసులు తెలిపారు. మరోవైపు శ్రావణ్‌ను నాంపల్లి కోర్టులో హాజరుపర్చగా కోర్టు బెయిల్ మంజూరు చేసిందని బీఆర్ఎస్ నేతలు తెలిపారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

» భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్

హైదరాబాద్, మే 29(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 80 మంది ఆటో డ్రైవర్లు చనిపోయారని ఇందులో ఆర్థిక ఇబ్బందుల కారణంగా 60 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటోడ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.



సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావును కలిసిన తెలంగాణ కేడర్‌కు కేటాయించిన 2024 బ్యాచ్ ట్రెయినీ ఐఏఎస్‌ల బృందం

రేపే మిస్ వరల్డ్-2025 ఫైనల్

హైటెక్స్‌లో ప్రత్యేక ఆకర్షణగా వేదిక .. మల్టీ మీడియా చాలెంజ్‌లో విజేతలుగా నలుగురు

హైదరాబాద్, మే 29(ఆంధ్రజ్యోతి): గత మూడు వారాలుగా కొనసాగుతున్న ప్రపంచ అందాల పోటీలు తుది దశకు చేరుకున్నాయి. శనివారం సాయంత్రం మిస్ వరల్డ్-2025 ఫైనల్ కోసం నగరం సిద్ధమైంది. సాయంత్రం 6 గంటల నుంచి హైటెక్స్‌లో జరగనున్న ఈ పోటీల కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. విదేశాల నుంచి వచ్చిన ప్రత్యేక డిజైనర్లు ప్రధాన వేదికను ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నారు. శనివారం వేడుకల్లో భాగంగా.. బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండేజ్, ఇషాన్ ఖట్టర్‌తో పాటు పలువురు నటులు నృత్యప్రదర్శన ఇవ్వనున్నారు. ఫైనల్ పోటీల్లో న్యాయనిర్ణేతలుగా ప్రముఖ నటుడు సోనూ సూద్, మేఘా ఇంజినీరింగ్ గ్రూప్ డైరెక్టర్ సుధారెడ్డి, 2017 మిస్ వరల్డ్ విజేత మానుషి చిల్లర్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. కాగా.. ఏటా మిస్ వరల్డ్ ఫైనల్లో ఇచ్చే మానవతావాది (హ్యూమానిటేరియన్) పురస్కారాన్ని ఈసారి సోనూసూద్‌కు ఇవ్వనున్నారు. అలాగే రెండు రోజుల క్రితం నిర్వహించిన 'మల్టీమీడియా చాలెంజ్' విజేతలను మిస్ వరల్డ్ సంస్థ గురువారం రాత్రి ప్రకటించింది. ఇందులో నాలుగు ఖండాల నుంచి నలుగురు విజేతలున్నారు. ఏషియా-ఓషియానా నుంచి థాయ్‌లాండ్, యూరప్ నుంచి మాంటెనెగ్రో, ఆఫ్రికా నుంచి కామెరూన్, అమెరికా-కరేబియన్ నుంచి డొమినికన్ రిపబ్లిక్ దేశాల ప్రతినిధులు ఇందులో విజేతలుగా నిలిచారు. దీంతో ఫైనల్‌లో టాప్-40లో వీరి స్థానం ఖరారైంది.



'మల్టీమీడియా చాలెంజ్' విజేతలు మిస్ థాయ్‌లాండ్, మిస్ కామెరూన్, మిస్ డోమినికన్ రిపబ్లిక్, మిస్ మాంటెనెగ్రో

'మిస్ వరల్డ్'కు రూ.300 కోట్లా..?

» మహిళా హక్కుల ఉద్యమకారుల ధ్వజం

హైదరాబాద్ సిటీ, మే 29 (ఆంధ్రజ్యోతి): 'ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం దగ్గర పైసల్లేవ్.. కానీ, మిస్ వరల్డ్ అందాల పోటీలకు మాత్రం రూ.300 కోట్లు ఖర్చుపెడతారా?' అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై మహిళా హక్కుల ఉద్యమకారులు మండిపడ్డారు. మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీ చేసిన వ్యాఖ్యలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మిస్ వరల్డ్ పోటీల వ్యతిరేక వేదిక ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీకి ఆయా సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. శనివారం జరిగే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలేను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పదోవంతు డిగ్రీ కాలేజీల్లో సున్నా ప్రవేశాలు

ఒక్కరూ చేరని కాలేజీలు 74 .. 60,436 మందికి ప్రవేశాలు ఖరారు..దోస్త్ తొలి విడత జాబితా విడుదల



హైదరాబాద్, మే 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా పదోవంతు డిగ్రీ కాలేజీల్లో ఒక్క విద్యార్థి కూడా అడ్మిషన్ తీసుకోలేదు. ప్రస్తుత విద్యా సంవత్సరం (2025-26)లో ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ప్రవేశానికి ఉద్దేశించిన దోస్త్-2025 తొలి విడత అడ్మిషన్లలో రాష్ట్రంలోని 805 కాలేజీల్లో 74 కాలేజీల్లో ఒక్కరూ అడ్మిషన్‌కు వెబ్ ఆప్షన్ ఇవ్వలేదు. అందులో రాజన్న-సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కూడా ఉంది. గతేడాది మాదిరే ఈసారి యూజీ డిగ్రీలో 36శాతం (21,758 మంది) కామర్స్ కోర్సులు ఎంచుకోగా, తర్వాతి స్థానాల్లో ఫిజికల్ సైన్సెస్ 15,249 మంది, లైఫ్ సైన్సెస్ 11,005 మంది, ఆర్ట్స్ 5,986 మంది, ఇతర కోర్సులు 6,438 మంది ఎంచుకున్నారు. 58,575 మంది ఇంగ్లీష్ మాధ్యమం, 1,552 మంది తెలుగు, 309 మంది హిందీ మాధ్యమం ఎంచుకున్నారు. తొలి జాబితాలో సీట్లు విద్యార్థినులే అధికసీట్లు పొందారు. ఈ నెల మూడో తేదీ నుంచి ప్రారంభమైన దోస్త్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో 89,572 మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోగా 65,191 మంది వెబ్ ఆప్షన్లు సమర్పించారు. వారిలో 60,436 మంది సీట్లు లభించాయి. రాష్ట్ర వ్యాప్తంగా 805 డిగ్రీ కాలేజీల్లో 3,71,096 సీట్లు ఉన్నాయి. దోస్త్ తొలి విడుత అడ్మిషన్ల జాబితాను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి, ఉపాధ్యక్షులు ఈ.పురుషోత్తం, ఎస్‌కె. మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులు గురువారం విడుదల చేశారు. తొలి జాబితాలో సీట్లు లభించిన వారు ఈ నెల 30 నుంచి జూన్ ఆరో తేదీ వరకూ నిర్దిష్ట ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని, లేకపోతే సీటు రద్దవుతుందని బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈ నెల 30 నుంచి జూన్ 9వరకూ దోస్త్ రెండో విడత దరఖాస్తులను స్వీకరిస్తామని, 13న సీట్లు కేటాయిస్తామన్నారు.

సీట్ల భర్తీలో నిజాం కాలేజీ టాప్

హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ 1,197 సీట్లకు 1,170 (97.74%) సీట్ల భర్తీతో మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో కోఠి మహిళా కాలేజీ (వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం)లో 93.19%, మూడో స్థానంలో ఉన్న సిటీ కాలేజీలో 88.89, బేగంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 82.69, ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 80.98, నారాయణగూడలోని బాబు జగ్జీవన్‌రాం డిగ్రీ కాలేజీలో 80.29, కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కాలేజీలో 73.01, నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా కాలేజీలో 68.56, హన్మకొండలోని యునివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో 66.1, నిజామాబాద్‌లోని గిరిరాజ్ ప్రభుత్వ కాలేజీలో 65.75% సీట్లు భర్తీ అయ్యాయి. ఈసారి దోస్త్‌లో 10 మంది టాప్ ర్యాంకర్లలో నలుగురు కోఠి మహిళా కాలేజీని ఎంచుకున్నారు. వారిలో ముగ్గురు ఫిజికల్ సైన్సెస్, ఒకరు లైఫ్ సైన్స్ సబ్జెక్ట్ ఆప్ట్ చేసుకున్నారు. ఇంటర్‌లో 99.60% మార్కులతో దోస్త్‌లో రాష్ట్ర ప్రథమ ర్యాంకు పొందిన వసంత్ కుమార్, 99.40% మార్కులతో ఎనిమిదో ర్యాంకు పొందిన బెక్కరి అక్షిత కూడా నిజాం కాలేజీలో కామర్స్ విభాగంలో సీటు పొందారు.

75% హాజరుతోనే ఫీజు రీయింబర్స్‌మెంట్

డిగ్రీ కోర్సుల్లో కనీసం 75% తరగతులకు హాజరైన విద్యార్థులకు మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలని గురువారం జరిగిన యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ల సమావేశంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. మరోవైపు, మూడేళ్ల డిగ్రీ కోర్సులో ఆరు సెమిస్టర్లలో ప్రతి సెమిస్టర్‌కు 25 క్రెడిట్స్ చొప్పున 150 క్రెడిట్స్ ఉండగా, వాటిని 142కి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. చివరి సంవత్సరం రెండు సెమిస్టర్లలో ఒక మైనర్ సబ్జెక్ట్, ప్రథమ/ద్వితీయభాషలకు కలిపి 15 చొప్పున 30 క్రెడిట్స్ తొలగించారు. ఐదో సెమిస్టర్‌లో మల్టీ డిసిప్లినరీ కోర్సు 4, అదనంగా నేర్చుకునే ఇతర కోర్సులకు 7 క్రెడిట్స్, చివరి సెమిస్టర్‌లో ఇంటర్న్‌షిప్‌కు 4, ఇతర అదనపు కోర్సులకు 7 క్రెడిట్స్ కేటాయించారు. చివరి రెండు సెమిస్టర్లలో విద్యార్థులు రెండు ప్రధాన సబ్జెక్టులపై దృష్టి సారించాలని, ఇంటర్న్‌షిప్‌తోపాటు అదనపు కోర్సులు నేర్చుకోవాలన్న లక్ష్యంతో కొత్త క్రెడిట్స్ విధానం రూపొందించామని బాలకిష్టారెడ్డి తెలిపారు.

భవనంపై నుంచి దూకి బీఆర్ఎస్ నేత ఆత్మహత్య

మాజీ డిప్యూటీ మేయర్ ఫసియుద్దీన్ వేధింపుల వల్లేనంటూ బంధువుల ఆందోళన

బోరబండ ప్రాంతంలో ఉద్రిక్తత



ఎండీ సర్దార్ (ఫైల్)

బోరబండ, మే 29 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని బోరబండ డివిజన్ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ సర్దార్ (33) బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మాజీ డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ దంపతుల వేధింపులే సర్దార్ ఆత్మహత్యకు కారణమంటూ ఆయన బంధువులు గురువారం ఆందోళనకు దిగారు. దీనితో బోరబండ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఎండీ సర్దార్ ఎస్ఆర్‌టీ నగర్‌లో నివాసం ఉంటున్నారు. బుధవారం రాత్రి తన ఇంటి నాలుగో అంతస్తు నుంచి కిందికి దూకారు. రక్తపు మడుగులో పడి ఉన్న ఆయనను కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించినా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు గుర్తించారు. బాబా ఫసియుద్దీన్ దంపతుల వేధింపులతోనే సర్దార్ ఆత్మహత్యకు పాల్పడ్డారంటూ బంధువులు, బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. పోలీసుస్టేషన్ ఎదుట బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో బోరబండ ప్రాంతంలో, ఫసియుద్దీన్ నివాసం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సర్దార్ సోదరుడు ఇబ్రహీం ఫిర్యాదు మేరకు ఫసియుద్దీన్, ఆయన భార్య హబీబాషేక్, పీఏ సప్తగిరితోపాటు మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తన సోదరుడు ఇటీవల ఇంటి ఆధునీకరణ పనులు చేపట్టారని.. దీనితో డబ్బులు డిమాండ్ చేస్తూ వారు వేధించారని ఇబ్రహీం ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ వేధింపులు తట్టుకోలేక సర్దార్ ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. సర్దార్ మృతదేహాన్ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

వందశాతం ఫలితాలు సాధించిన
గురుకులానికి సీఎం ప్రశంస

బెల్లంపల్లి, మే29(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాంఘీక సంక్షేమ కాసిపేట బాలుర పాఠశాల, కళాశాల విద్యార్థులు పదవ, ఇంటర్ ఫలితాల్లో వందశాతం ఫలితాలు సాధించడంతో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్‌ను ప్రశంసించారు. గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు మంచి బోధన చేయడంతోనే వందశాతం ఫలితాలు వచ్చాయని ప్రిన్సిపాల్‌ను అందించారు. అనంతరం ప్రిన్సిపల్‌కు ఐదులక్షల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు. రాష్ట్రంలో మొత్తం 239 సాంఘీక సంక్షేమ గురుకులాలు ఉండగా ఇందులో వందశాతం ఉత్తీర్ణత సాధించిన14 గురుకులాల్లో కాసిపేట గురుకులం ఉండడం హర్షనీయమన్నారు.



సీఎం చేతులమీదుగా చెక్కును అందుకుంటున్న ప్రిన్సిపాల్

తెలంగాణ పోరాట యోధుడు మునీర్

జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్

మంచిర్యాలకలెక్టరేట్, మే29(ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికుల ప్రజల కోసం జీవితాంతం పరితపించి ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఎండీ మునీర్ కీలక పాత్ర పోషించారని జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు అడ్వకేట్ల ఆధ్వర్యంలో మునీర్ సంస్మరణ సభ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గని కార్మికుల హక్కుల సంక్షేమం కోసం అధికారులతో సమన్వయం చేసి కార్మిక హక్కులు సాధించారన్నారు. రిటైర్డ్ కార్మిక సంఘం అధ్యక్షులు గూడూరు యాదిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి నిరుపేద ప్రజానీకం పక్షాన పోరాటం చేసి అనేక హక్కులు సాధించారన్నారు. జిల్లా రవాణశాఖ అధికారి సంతోష్‌కుమార్, సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం నాయకులు వెంకట రాజం, బార్ అసోసియేషన్ నాయకలు ఎండీ సందాని, కర్రె లచ్చన్న, మోహియోద్దీన్, శ్రీనివాస్, జలాలోద్దీన్, తాజ్, మయూర్, ఫారుఖ్, వసీం, రాయమల్లు, రాజేందర్, జనార్దన్ పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ మోతిలాల్

సాగునీరు అందేదెప్పుడు..?

(5వ పేజీ తరువాయి)

ఎక్కువ ఎత్తులో మరో కాలువ నిర్మించాలని, అప్పుడే పిల్ల కాలువలకు నీరు చేరి భూములు సాగయ్యే అవకాశాలు ఉంటాయని అభిప్రాయపడుతున్నారు.

● నూతన కాలువ నిర్మించాలి..

తగరం మల్లయ్య, ఆయకట్టు రైతు



ప్రధాన కాలువకు అడ్డంగా ఇసుక బస్తాలు వేస్తేనే మా పొలాలు పండే పరిస్థితి ఉంది. అలా నీటికి అడ్డుగా బస్తాలు వేయడం వల్ల దిగువన రైతులకు సక్రమంగా నీరందడంలేదు. దీంతో వారు బస్తాలను తొలగిస్తున్నారు. ప్రతియేటా ఇదే తంతు జరుగుతోంది. ఆరుగాలం శ్రమించి సాగుచేసిన పంట చేతికి రాకుండానే ఎండిపోతుంది. ఎక్కువ ఎత్తులో మరో కాలువ నిర్మిస్తేనే మా భూములు పారుతాయి. అందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలి. అలాగే ప్రాజెక్టులో నీరుపూర్తిగా అడుగంటిపోయింది. పూడిక తీస్తే సరిపడా నీరు నిలుస్తుంది. పూడికతీత పనులు త్వరగా చేపట్టాలి.

మూడు నెలల బియ్యం అందరికీ అందజేయాలి

కాసిపేట, మే29 (ఆంధ్రజ్యోతి): మూడు నెలల రేషన్ బియ్యం లబ్ధిదారులందరికీ అందే విధంగా చూడాలని తహసీల్దార్ భోజన్న రేషన్ డీలర్లకు సూచించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని డీలర్లందరూ లబ్ధిదారులకు జూన్, జులై, ఆగస్టు మాసానికి సంబంధించిన సన్న బియ్యాన్ని లబ్ధిదారులకు అందే విధంగా చూడాలన్నారు. మండలంలో 8,990 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. వీరందరికి మూడు నెలలకు సరిపడా 5402.07 క్వింటాళ్ల బియ్యం వచ్చినట్లు తెలిపారు. రేషన్ షాపుల వద్ద పూర్వపు నిల్వల సమాచారం, అలాగే తహసీల్దార్ కార్యాలయంలో వెంటనే రిపోర్ట్ చేయాలన్నారు. ఈసమావేశంలో రేషన్ డీలర్లు కొండయ్య, వసంత, త్రివేణి, మహ్మద్ రఫీక్, గేడం రంబాబాయి. అన్నపూర్ణ, సరిత, లక్ష్మీ, సరిత పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులను చేర్పించాలి

చెన్నూరు, మే 29 (ఆంధ్రజ్యోతి) : తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండారపు చక్రపాణి, గుర్రాల రాజవేణు పేర్కొన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత భోజన, పుస్తకాలు అందిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కిరణ్‌కుమార్, సంతోష్‌కుమార్, శివానంద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

జైపూర్, మే 29 (ఆంధ్రజ్యోతి) : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన పొందాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుండారపు చక్రపాణి, గుర్రాల రాజవేణులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు ఇందారం, టేకుమట్ల, శెట్‌పల్లి, కుందారం, కిష్టాపూర్, వేలాల, పొనూరు, శివ్వారం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదలకు టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాత కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం ఉన్నాయని తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, భోజనం అందిస్తామన్నారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు అందిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి ఫీజుల భారం లేని ఉచిత విద్యను పొందాలన్నారు. గుడి, మసీదు, చర్చీల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం ఏకమై ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, కార్యదర్శి సంతోష్‌కుమార్, శివానంద్ పాల్గొన్నారు.



శివ్వారంలో ప్రచారజాత నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు

మహానాడుకు వెళ్లిన టీడీపీ నాయకులు

మందమర్రిటౌన్, మే 29 (ఆంధ్ర జ్యోతి) : ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో జరు గుతున్న టీడీపీ మహానాడు కార్యక్రమానికి గురువారం మందమర్రి టీడీపీ నాయకులు తరలివెళ్లారు. తెలంగాణ టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ సంజయ్ కుమార్, పట్టణాధ్యక్షుడు వాసాల సంపత్, తదితర నాయకులు మహానాడులో పాల్గొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబును సంజయ్ కుమార్ కలిశారు. తెలంగాణలో టీడీపీ బలోపేతానికి పనిచేయాలని చంద్రబాబు నాయకుడు సూచించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా దృష్టి సారించినట్లు సూచించినట్లు తెలిపారు.



ఏపీ సీఎం చంద్రబాబుతో సంజయ్‌కుమార్

ఎస్సీ గురుకులాల కార్యదర్శిని విధుల నుంచి తొలగించాలి



మాట్లాడుతున్న మాదిగ హక్కుల దండోర నాయకులు

బెల్లంపల్లి, మే29(ఆంధ్రజ్యోతి): టాయిలెట్లు కడిగితే తప్పేంటని వ్యాఖ్యానించిన ఎస్సీ గురుకులాల కార్యదర్శి వర్షిణీని తొలగించాలని మాదిగ హక్కుల దండోర రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు అన్నారు. గురువారం పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకులాల కార్యదర్శి వర్షిణి గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు టాయిలెట్లు కడిగితే తప్పేంటని వ్యాఖ్యానించడం సరైంది కాదన్నారు. విద్యార్థుల పట్ల అవమానకరంగా మాట్లాడిన గురుకులాల కార్యదర్శిగాపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం గురుకులాలను ఏర్పాటు చేసిందని ఇందులో చదువుతున్న విద్యార్థులపై కార్యదర్శి హోదాలో ఉండి విద్యార్థుల మనోస్థైర్యం దెబ్బ తినేలా వాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రభుత్వం విద్యార్థులు అవమానించే విధంగా మాట్లాడిన కార్యదర్శిపై చర్యలు తీసుకొని ఎస్సీ గురుకులాల్లో ఎస్సీకి చెందిన కార్యదర్శినే నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేశ్, నారాయణ, రాజ్‌కుమార్, ప్రసాద్, శేఖర్‌లు పాల్గొన్నారు.

కేబుల్ టీవి ఆపరేటర్స్ కార్యవర్గం

దండేపల్లి/లక్షెట్టిపేట మే 29 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట, హాజీపూర్ నాలుగు మండలాల కేబుల్ టీవి ఆపరేటర్స్ నూతన కార్యవర్గాన్ని గురువారం దండేపల్లిలో ఎన్నుకున్నారు.

గౌరవ అధ్యక్షుడుగా పిల్లి మణికుమార్, అధ్యక్షుడుగా గోళ్ల రాజమల్లు, ఉపాధ్యక్షుడుగా బండి రాజన్న, ప్రధాన కార్యదర్శిగా కుమారస్వామి, సహాయ కార్యదర్శిగా యాదగిరి సత్యం, కోశాధికారిగా మూల బుచ్చగౌడ్, సంయుక్త కార్యదర్శిగా మడావి మారుతీ, ప్రచార కార్యదర్శిగా దాసరి తిరుపతి, ప్రధాన సలహాదారులుగా దాసరి దామోదర్, గంగారపు సాగర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

మందమర్రిరూరల్, మే 29 (ఆంధ్రజ్యోతి) : జూన్ 4వ తేదీ నుంచి 19వ వరకు జరిగే భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సతీష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 4, 5 తేదీల్లో పొన్నారం, చిర్రకుంటలో, 6 నుంచి 9 వరకు వెంకటాపూర్, మామిడిగట్టులో, 10, 11 తేదీల్లో లేమూరు, సారంగపల్లి, 12,13 తేదీల్లో క్యాతనపల్లి, తిమ్మాపూర్‌లో, 16,17 తేదీల్లో అమరవాది, అందుగులపేటలో, 18,19 తేదీల్లో ఊరు మందమర్రిలో సదస్సులు జరుగుతాయన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 వరకు సదస్సులు ఉంటాయన్నారు.

నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

హాజీపూర్, మే29(ఆంధ్రజ్యోతి): ఎస్సీ గురుకుల బాలికల కళాశాలల్లో పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల్లో చదువుకొని ఉద్యోగం సాధించలేని పూర్వ విద్యార్థులకు ఉపాధి నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో యుఎన్ఎక్స్‌టీ సంస్థ ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ నైపుణ్యంపై 30 రోజుల పాటు ఇచ్చిన శిక్షణను సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల పూర్వ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హాజీపూర్ మండలంలోని ముల్కల్ల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ కె. మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ చదివి నిరుద్యోగులుగా ఉన్న విద్యార్థులు 18 నుంచి 25 సంవత్సరాల వయస్సుగల వారు శిక్షణకు అర్హులని తెలిపారు. ఈ నెల 30తే దీలోగా వివరాలు నమోదు చేసుకోవాలని పూర్తి సమాచారం కోసం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు ముల్కల్లలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో సంప్రదించాలి తెలిపారు.

రైతులకు 'మద్దతు'

వానాకాలం సీజన్ నుంచి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధర(ఎంఎస్పీ) పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ శాఖ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది.

కనీస మద్దతు ధర ఇలా..

పంట	2024-25	2025-26	పెంపు
వరి కామన్ రకం	2,300	2,369	69
వరి ఏ గ్రేడ్ రకం	2,320	2,389	69
పత్తి మీడియం	7,121	7,710	589
పత్తి లాంగ్ స్టేబుల్	7,521	8,110	589
జొన్న హైబ్రిడ్	3,371	3,699	328
జొన్న మాల్దిండి	3,421	3,749	328
సజ్జ	2,625	2,775	150
రాగులు	4,290	4,886	596
మొక్కజొన్న	2,225	2,400	175
కందులు	7,550	8,000	450
మినుములు	7,400	7,800	400
పెసలు	8,682	8,768	86
ఆవాలు	8,717	9,537	820
వేరుశనగ	6,783	7,263	480
పొద్దుతిరుగుడు	7,280	7,721	441
సోయాబీన్	4,892	5,328	436
నువ్వులు	9,267	9,846	579



- వరి సహా 14 పంటలకు కనీస మద్దతు ధర పెంపు
- పత్తికి రూ. 589, వరికి రూ.69 మాత్రమే
- వానాకాలం సీజన్ నుంచే అమలు
- జిల్లాలో 4.5 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటల సాగు
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై మిశ్రమ స్పందన

చింతలమానేపల్లి, మే 29 (ఆంధ్రజ్యోతి): వానాకాలం పంటలకు మద్దతు ధరలను కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. పెరిగిన పెట్టుబడులు ఇత ర ఖర్చులతో పోల్చితే మరింత ధరలు పెంచితే రైతులకు లాభం చేకూరేదని రైతులు చెబుతున్నారు. రైతుల సంక్షేమం కోసం కేంద్రం కృషి చేస్తున్నదని పలువురు చెబుతున్నారు. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగానే రావడంతో ఖరీఫ్ పంటల సాగు పెరుగుతుందన్న అంచనాల నేపథ్యంలో మద్ద తు ధర లపై దృష్టి పెట్టిన కేంద్ర వ్యవసాయ శాఖ ఎంసీపీ (మినిమమ్ సపోర్ట్‌ప్రైజ్) పెంపునకు ఆమోదం తెలిపింది.

ఏటా పెరుగుతున్న ఖర్చులు..

పంటల సాగుకు ఏటా ఖర్చులు పెరుగుతన్నాయ ని రైతులు వాపోతున్నారు. జిల్లాలో 4.5 లక్షల ఎక రాల్లో వివిధ రకాల పంటలు సాగవుతాయి. దుక్కి దున్నింది మొదలు, నాట్లు వేయడం, కలుపు పనులు, ట్రాక్టర్ కిరాయి, కూలీలు, విత్తనాల రేట్లు ప్రస్తుతం ఆకాశాన్నంటుతున్నాయి. ఎకరాకు సగటున రూ. 30వేల నుండి 40వేల వరకు ఖర్చు అవుతున్నదని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం పెంచిన ధరలు కాస్త మరింత పెంచుతే బాగుండన్న అభిప్రాయం రైతుల్లో ఉంది. ఎకరం పత్తి సాగు చేస్తే 7 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటాల్‌కు ధర రూ. 8,110 చొప్పున రూ. 56,770 మాత్రమే గిట్టుబాటు అవుతుంది. అందు లో పెట్టుబడి, ఇతర ఖర్చులు పోనూ పెద్దగా మిగిలేది ఏమిలేదన్న వాదన రైతుల్లో ఉంది. మిగిలిన వరి, కందులు, సోయా ఇతర పంటల పెట్టుబడులు సైతం ఇలాగే ఉన్నాయి.

మద్దతు ధర మరింత పెంచాలి..

జె శేఖర్, రైతు. బాలాజీ అనుకోడ



కేంద్రం మద్దతు ధర మరింత పెంచాలి. వరి, పత్తి పంటలకు కేంద్రం పెంచిన మద్దతు ధరలు ఏ మాత్రం సరిపోవు, పంట సాగు చేసింది మొదలు కొనుగోలు కేంద్రాలకు తరలించే వరకు కూలీలకు, ఇతర ఖర్చులు ఉంటాయి. అవన్నీ పోనూ మిగిలేది ఏమి లేదు. పైగా ప్రకృతీ వైపరీత్యాల కారణంగా పంట లు నష్టపోతే నిలువునా మునగడమే. ప్రభుత్వం పత్తి ధర రూ. 9000 వరకు, వరి రూ. 3,500 ఇస్తే బాగుంటుంది.

రైతుల సంక్షేమానికి కేంద్రం కృషి..


ధోని శ్రీశైలం, బీజేపీ జిల్లా అధ్యక్షుడు



పంటల ధరలను పెంచి రైతుల సంక్షేమం కోసం కేంద్రం కృషి చేస్తోంది. పత్తి పంట క్వింటాల్‌కు రూ. 8,110, వరి పంటకు రూ. 2,369 మద్దతు ధర పెరిగింది. పంటలకు ఎమ్మెస్పిని పెంచుతూ తీసుకున్న నిర్ణయంతో జిల్లా రైతులకు మేలు కలుగనుంది.



పత్తి పంట



కంది పంట

సమస్యలు పరిష్కరించాలి



డీఈవో యాదయ్యకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, మే 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యాశాఖలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని టీఎస్‌యూ టీఎఫ్ నాయకులు గురువారం డీఈవో యాదయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి మాట్లాడుతూ ఎస్ఎస్ఏ, కేజీబీవీ, యూఆర్ఎస్ రెన్యూవల్‌ను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఖాళీగా ఉన్న డీసీఈబీ కార్యదర్శి, కో ఆర్డినేటర్-1, కో ఆర్డినేటర్-4లను నిమించాలని, పారిశుధ్య కార్మికుల ఆరు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ఇతరాత్ర సమస్యలను పరిష్క రించాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌యూ టీఎఫ్ నాయకుడు రాజకమలాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ ఆధ్వర్యంలో..

కాగజ్‌నగర్ టౌన్, (ఆంధ్రజ్యోతి): జిల్లా విద్యా శాఖలో నెలకొన్న పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని పీఆర్టీయూటీఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం డీఈవోకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాస్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్, ప్రతినిధులు రాకేష్, ప్రకాష్‌లు మాట్లాడారు. జిల్లాలో ఖాళీగా ఉన్న డీసీఈబీ కార్యదర్శి, కోఆర్డినేటర్ల పోస్టుల నియామకం చేపట్టాలన్నారు. గత విద్యా సంవత్సరం పాఠశాలల్లో పని చేసిన పారిశుధ్య కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల వేతనాలు చెల్లించాలని, ఎస్ఎస్ఏలో తొలగించిన ఎస్‌వో, సీఆర్టీ, పీజీసీఆర్టీ, ఏఎన్ఎం, అకౌంటెంట్, అటెండర్స్‌తో పాటు సిబ్బందిని నియమించాలని కోరారు.

విశ్రాంత ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్, మే 29 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత ఉద్యోగుల కోసం జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఐలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశామని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ రవికుమార్ అన్నారు. విశ్రాంత ఉద్యోగులకు బ్యాంకులో గురువారం ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి బ్యాంకుకు వచ్చే పెన్షనర్లు ఒకటో నంబరు కౌంటర్ ద్వారా సేవలు పొందాలన్నారు. మేనేజర్ రవికుమార్, అసిస్టెంట్ మేనేజర్ భానుప్రకాష్‌లకు విశ్రాంత ఉద్యోగులు కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కర్నాగౌడ్, యూనిట్ అధ్యక్షుడు రమేష్, లింగయ్య, వినోద్, రామారావు, వెంకటే శ్వర్లు, ప్రదీప్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సలుగుపల్లిలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ



బోనాలతో ఆలయానికి చేరుకున్న మహిళలు

బెజ్జూరు, మే 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సలుగుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. రెబ్బెన మండలం ఇందిరానగర్‌లోని స్వయంభు మహంకాళి ఆలయ పూజారి దేవర వినోద్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పోచ మ్మ, పోత రాజుల విగ్రహాలకు జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం భాజాభజం త్రీలు, మేళా తాళాల చప్పుళ్ల మధ్య ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు. అంతకు ముందు హోమం నిర్వహించి మహిళలు తలపై బోనాలను ఎత్తుకొని ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేశారు. కార్యక్రమానికి గ్రా మాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

అధికారులు వేధింపులు మానుకోవాలి

ఆసిఫాబాద్‌రూరల్, మే 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఆదిమ గిరిజనుల కాస్తులో ఉన్న రెవెన్యూ భూములు, అటవీ హక్కు ద్వారా సంక్రమించిన భూములపై అటవీ అధికారులు వేధింపులు మానుకోవాలని తుడుందెబ్బ, కోలావార్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్య డిమాండ్ చేశారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదమ గిరిజనుల సమస్యలు పరిష్క‌రించాలని కోరుతూ గురు వారం గిరిజన భూముల రక్షణ పోరాట సమితి, రాజ్ గోండ్ సేవా సమితి, గోండ్వానా పంచాయతీ రాయిసెంటర్ ఆధ్వర్యంలో గిరిజన సంఘాలు కలెక్టరేట్ ఎదుట ప్రారంభించిన దీక్షలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రాతాల్లో రహదారుల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల, అంగన్‌వాడీ సెంటర్ల నిర్మాణానికి అను మతి ఇవ్వాలని కోరారు. ఐదో షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతం అటవీ ప్రాంతంలో ఉందని గత ప్రభుత్వాలు ఇచ్చిన పట్టాలకు సంబంధించి ప్రస్తుతం ఇబ్బందులకు గురి చేయడం సరైన విధానం కాదన్నారు. అటవీ హక్కు పత్రాలు కలిగిన రైతుల పై కేసులు ఎత్తి వేయాలన్నారు. పోడు పట్టాలకు పంట రుణం అందించాలని కోరారు. కార్యక్ర మంలో ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.



దీక్షల్లో కూర్చున్న ఆదివాసీ, తుడుందెబ్బ నాయకులు

రావి శ్రీనివాస్‌పై పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదులు

చింతలమానేపల్లి/ బెజ్జూరు/ పెంచికలపేట, మే 29 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు గురువారం చింతలమానేపల్లి, బెజ్జూరు, పెంచికలపేట పోలీసు స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సిర్పూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో రామన్న, మల్లయ్య, రంగన్న, బాలాజీ, నవీన్, మురళీ, పోశన్న, సత్తన్న, పురుషోత్తం చారి, తిరుపతి, కిష్టయ్య, దిగంబర్, శాయంసుందర్, కిష్టయ్య, రాజారాం, వశీఖాన్, మోహన్, రాజేష్, మహేష్, సత్యనారాయణ, నానయ్య, అనంతరావు, శ్రీనివాస్, కాంతారావు, సంతోష్ పాల్గొన్నారు.

గ్రామస్థులను ఇబ్బంది పెడితే ఊరుకోం



ఇప్పల్‌నవేగాంలో పర్యటిస్తున్న బీజేపీ నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, మే 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇప్పల్‌నవేగాం గ్రామస్థులను ఇబ్బంది పెడితే ఊరుకోమని బీజేపీ నాయకుడు, వన్ నేషన్, వన్ ఎలక్షన్ జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావు అన్నారు. ఇప్పల్‌నవేగాం గ్రామాన్ని గురువారం ఆయన సందర్శించారు. సమస్యలు తెలుసుకుని గ్రామస్థులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన పెంటయ్య, ప్రహ్లాద్, సంతోష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేపట్టాలి

దహెగాం, మే 29 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం సమీపిస్తున్నందున వరి కొనుగోళ్లను వేగవం తంగా చేపట్టాలని డీసీఏవో రబ్బానీ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు.

పోడు భూమి దున్నుతున్న ట్రాక్టర్ స్వాధీనం

బెజ్జూరు, మే 29 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు అటవీ రేంజ్ పరిధిలో మత్తడి ప్రాంతంలో పోడు భూమిని దున్నుతున్న ట్రాక్టర్‌ను స్వాధీన పర్చుకున్నట్లు బెజ్జూరు ఇన్‌చార్జి ఎఫ్ఆర్వో శ్రావణ్ కుమార్ తెలిపారు. సమాచారం మేరకు బుధవారం రాత్రి తనిఖీ చేశామని ట్రాక్టర్ పోడు భూమిని దున్నుతుండగా స్వాధీన పర్చుకుని రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.

జొన్నలు కొనుగోలు చేస్తాం

జైనూర్, మే 29 (ఆంధ్రజ్యోతి): పట్టాదారు పుస్తకాలు ఉన్న రైతుల జొన్నలు కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్య పడొద్దని డీసీవో రాథోడ్ బిక్కు అన్నారు. మార్కెట్ గోదాంలో జొన్నలు భారీగా నిలువ ఉండడంతో మార్కెట్ ఛైర్మన్ కుడిమెత విశ్వనాథ్‌తో కలిసి మార్కెట్ షెడ్‌లో గురువారం జొన్నల కొనుగోళ్లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మండల సహకార ఛైర్మన్ కొడప హన్నుపటేల్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మణ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు రాక ఇబ్బందులు

కౌటాల, మే 29 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీలకు నిధులు రాక ఇబ్బందులు పడుతున్నామని, ఆర్థిక పరమైన పనులు చేయలేమని పంచాయతీ కార్యదర్శులు బుధవారం ఎంపీవో మహేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 15 నెలలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి నిధులు రాక పోవడంతో చాలా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఇప్పటికీ గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం సొంత డబ్బులు పెడుతున్నామని చెప్పారు. వచ్చేది వర్షాకాలం కావడంతో అభివృద్ధి, పారిశుధ్య పనులు కొనసాగించాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే పరామర్శ

కాగజ్‌నగర్, మే 29 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్‌రావు కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు.

రోస్టర్ ప్రకారమే ఉద్యోగులకు పదోన్నతులు

రెబ్బెన, మే 29 (ఆంధ్రజ్యోతి): రోస్టర్ ప్రకారమే ఉద్యోగులకు పదోన్నతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. ఎస్సీ రిజిస్టర్ వేరిఫికేషన్ కార్పొరేట్ కమిటీ సభ్యులు బెల్లంపల్లి ఏరియాలో గురువారం పర్యటించారు. అనంతరం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జీఎం మాట్లాడుతూ ఎస్సీ ఉద్యోగులకు రోస్టర్ ప్రకారం పదోన్నతులు కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ సంద ర్భంగా ఎస్సీ ఉద్యోగుల రోస్టర్ కార్పొరేట్‌ను చీఫ్ లైసన్ అధికారి దుర్గం రాంచందర్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం రాజమల్లు, ఏరియా సెక్యూరిటీ అధికారి ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏరియా జీఎం విజయభాస్కర్‌రెడ్డి

శివాజీ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలి



నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కౌటాల, మే 29 (ఆంధ్రజ్యోతి): శివాజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మండలంలోని గుడ్లబోరి గ్రామంలో గురువారం శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివాజీ గొప్పతనం ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఉండాలన్నారు. ఆయన చేసిన త్యాగం ఎంతో గొప్పదని కొనియాడారు. ఆయన చూపని మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

బెజ్జూరు, మే 29(ఆంధ్రజ్యోతి): బెజ్జూరు తహసీల్దార్‌గా రామ్మోహన్‌రావు గురువారం బాధ్య తలు స్వీకరించారు. రెబ్బెన తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ బెజ్జూరుకు రాగా, ఇక్కడ పని చేసిన భూమేశ్వర్ కెరమెరికి బదిలీ అయ్యారు.

దహెగాం, (ఆంధ్రజ్యోతి): దహెగాం తహసీల్దార్‌గా మునావర్ షరీఫ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ కవిత వాంకిడికి బదిలీ కాగా చింతలమానేపల్లి నుంచి మునావర్ షరీఫ్ దహెగాంకు వచ్చారు.

కౌటాల, (ఆంధ్రజ్యోతి): కౌటాల తహసీల్దార్‌గా ప్రమోద్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన పుష్పలత బదిలీపై పెంచికలపేటకు వెళ్లారు. ఆమె స్థానంలో జిల్లా కలెక్టరేట్‌లో సూపరింటెండెంట్‌గా ఉన్న ప్రమోద్‌ను బదిలీ చేశారు.

పనులు పూర్తి చేయాలి

ఆసిఫాబాద్ రూరల్, మే 29(ఆంధ్రజ్యోతి): అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను త్వరగా పూర్తి చేయాలని కేవీపీఎస్, డీవైఎఫ్ఐ కలెక్టరేట్ ఏవో కిరణ్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దినకర్, టీకానంద్ పాల్గొన్నారు.

బురద రోడ్లతో అవస్థలు

- పట్టించుకోని అధికారులు
- చర్యలు తీసుకోవాలని ప్రజల వినతి



అంతర్గత రోడ్డుపై గుంతల్లో చేరిన వర్షం నీరు

కాగజ్‌నగర్, మే 29 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్‌లో ఇటీవల కురుస్తున్న చిన్నపాటి వర్షానికే అంతర్గత రోడ్లు బురదమయమవుతున్నాయి. వర్షాకాలంలో ఆరంభంలోనే కురుస్తున్న వర్షాలకు పూర్తిగా బురదమయమవుతున్నాయని దీంతో కాలినడకన కూడా వెళ్లేందుకు కష్టంగా ఉంటుందని ప్రజలు వాపోతున్నారు. కాగజ్‌నగర్ కాపు వాడలో అంతర్గత రోడ్డు పూర్తిగా గుంతలు తేలింది. చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీరు నిండి పోయింది. వాహనదారులు, పాదచారులు రాకపోకలకు ఇక్కట్లు పడుతున్నారు. పట్టణంలోని చింతగూడ-రైల్వే ట్రాక్ సమీపంలో వెళ్లే దారి పూర్తిగా బురద మయంగా మారింది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కాగజ్‌నగర్ టౌన్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి-అందవెల్లి గ్రామాల మధ్య ఉన్న రోడ్డు చిన్న పాటి వర్షాలకు సైతం వరద నీటితో చిత్తడిగా మారుతుంది. ఈ రోడ్డుపై రాకపోకలు సాగిస్తూ బురద నీటిలో ప్రమాదవశాత్తు పలువురు పడిపోయిన ఘటనలు చోటు చేసుకున్నాయి. కాగజ్‌నగర్ మండలంలోని బట్టుపల్లి, అందవెల్లి, జగన్నాథపూర్ గ్రామ పంచాయతీలతో పాటు బోడెపల్లి, తర్వాత దహెగాం మండలంలోని పలు గ్రామాలకు ఈ రోడ్డు మాత్రమే ఉంది. దహెగాం మండలంలోని 100కు పైగా గ్రామాల ప్రజలు నిత్యం ఈ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగిస్తుంటారు. వర్షాకాలంలో రోడ్డుపై నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. రోడ్డు భాగంలో ఓ రైతుకు సంబంధించిన పట్టా భూమి ఉండడంతో పాటు ఇది కాస్తా కోర్టు పరిధిలో ఉండడంతోనే సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయపరమైన సమస్య పరిష్కరించి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



చింతగూడ-రైల్వే ట్రాక్ సమీపంలో రోడ్డు దుస్థితి